# దోభి ఘాట్ లు అడగవద్దు..

**విద్యనే అన్ని సమస్యలకూ పరిష్కారం,కావున విద్య వసతుల అభివృద్ధి గురించి అడగండి..**

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**



ప్రజావినికిడి,(కోటప్పకొండ): కోటప్పకొండలో రజకుల వనసమారాధన ఆత్మీయ సమ్మేళనకు ముఖ్య అతిథిగా హాజరైన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నరసరావుపేట నియోజకవర్గంలోని కోటప్ప కొండ నందు రజకుల అన్నదాన ధర్మ సత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన రజకుల వనసమారాధన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,రజకులు ఆర్థికంగా,సామాజికంగా ఎదగాలని ఆకాంక్షించారు. పాలకులకు ధోభి ఘట్ల ఏర్పాటు కోసం అడగవద్దని కోరారు. విద్యనే అన్ని సమస్యలకూ పరిష్కారం కావున మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం రెసిడెన్షియల్ స్కూల్ ల కోసం,విద్య వసతులకోసం వినతులు సమర్పించాలని కోరారు. రజకులు అన్ని రంగాల్లో రాణించి రాజ్యాధికారం వైపు అడుగులు వేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసన సభ్యులు చదలవాడ అరవింద బాబు, శాసన మండలి సభ్యులు దువ్వరపు రామారావు,ఆంధ్ర ప్రదేశ్ రజక కార్పొరేషన్ డైరెక్టర్ గుర్రపుసల రామకృష్ణ నరసరావుపేట నియోజక వర్గానికి చెందిన టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాత్రి బస కాదు రాజకీయ బస

**సీపీఎం కన్వీనర్ మహేందర్**





ప్రజావినికిడి,(అంబర్ పేట్): కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేపడుతున్న మూసి పరివాహక ప్రాంతాల్లో రాత్రి బస కాదు రాజకీయ బస అని అది కేవలం ప్రజల ఓట్లు దండుకోవడానికే ఇలాంటి కార్యక్రమం చేపడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మహేందర్ ద్వజమెత్తారు. హైదరాబాద్ అంబర్పేట గోల్నాకా డివిజన్ తులసి నగర్ లో చేసిన రాత్రి బస ప్రజలను మభ్య పెట్టడమే తప్ప ఒరిగేదేమీ లేదన్నారు. గతంలో కిషన్ రెడ్డి హయాంలోనే మూసి పరివాహక ప్రాంతంలోనిభూములన్ని అన్యక్రాంతమయ్యాయని తేల్చి చెప్పారు. నేడు ప్రజల కొరకే బస చేస్తున్నానని చెప్పడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర గవర్నర్ ను తమ ఆధీనంలో పెట్టుకొని ఇలాంటి తమాషాలు ఆడటం పరిపాటిగా మారిందని దుయ్యబట్టారు. బీజేపీ,బీఆర్ఎస్ పార్టీలు రెండు రెండేనని ఎద్దవే చేశారు. హైడ్రా కమిషన్ చేస్తున్న అభివృద్ధికి తమ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా హైడ్రా తమ కార్యాన్ని నిర్విఘ్నం చేసుకోవాలని సూచించారు. ఇప్పటికైనా ప్రజలు రాజకీయాల లబ్ధి కొరకై బిజెపి పార్టీ చేస్తున్న నాటకాలను గుర్తించుకోవాలని హితవుపలికారు.

# కార్తీక వన భోజనాల కుటుంబ సమ్మేళనం

## అనంత పద్మనాభ స్వామి ఆలయ ప్రాంగణంలో గోపూజ

## చారిటబుల్ ట్రస్టు సభ్యులు అందె లక్ష్మణ్ రావు





ప్రజావినికిడి, (రాజేందర్ నగర్): నవంబర్ 17 : వివేక భారతి యోగ శాఖ ఆద్వర్యంలో కార్తీక వన భోజనాల కుటుంబ సమ్మేళనం సందర్భముగా మణికొండ మున్సిపల్ పరిధిలోని ఖాజగుడ ల్యాంకో హిల్స్ పెద్ద గుట్టలో గల అనంత పద్మనాభ స్వామి ఆలయ ప్రాంగణంలో గోపూజ, తులసి, ఉసిరి చెట్ల ఇత్యాది పుజలానంతరం పూర్ణ వందే మాతరం ఆలాపన, మలిపెద్ది శంకర్ ద్వారా ఆధ్యాత్మిక కార్తీక మాస%శీ% యొక్క ప్రత్యేకతపై ప్రసంగం, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణము, భోజన మంత్ర పఠనంతో కూడిన సహా పంక్తి భోజనాల తదనంతరం ఆట పాటలతో కూడిన భగవత్ గీత ద్వారా కుటుంబ విలువలపై బాల బాలికలకు విడమరచి తెలియ చేసిన భాలగోకులం సంస్థ ముఖ్య శిక్షక్ అక్కినేపల్లి పవన్ కుమార్,శ్వేతా పవన్ తరువాత భక్తులచే భజనలు,కీర్తనలు, సాంస్కృతిక క్విజ్ పోటీలు పిల్లలచే శ్లోక పఠనంలు చేయడం జరిగినవని వేదిక సంఘటన సభ్యులు మోహన్ రెడ్డి, హంస్రాజ్,కిరణ్ మట్టేవాడ,రాజు, సత్యనారాయణ మూర్తి,రవి,అనిల్, సాయిబాబా, సాంబశివ రావు,పూర్ణ చంద్రరావు,ప్రసాద్, సాయి పట్టపు అందరూ కలపి తెలుపడం జరిగినది. ఇట్టి శుభ తరుణంలో అశేష భక్త జనులు తమ తమ కుటుంబాలతో పాటు వీ ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు అందె లక్ష్మణ్ రావు,దిలీప్ కక్కడ్, రచ్చ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీవాసితులకు బీజేపీ అండ



ప్రజావినికిడి,(అంబర్ పేట్): మూసీవాసితులకు బీజేపీ అండగా ఉంటుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హామీనిచ్చారు. ఈ సందర్భంగా రాత్రి బస తర్వాత ఉదయం గోల్నానాకలోని తులసి రామ్ నగర్ లంక, కమలానగర్ బస్తీలలో పర్యటించారు. ప్రజలందరికీ అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఎవరి ఇండ్లు పోయే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు చింతల రామచంద్రా రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ ఎన్.గౌతమ్ రావు, సికింద్రాబాద్ పార్లమెంటు నియోజక వర్గం సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్, మూల రవీందర్ గౌడ్, చుక్క జగన్,దాసోజు నాగభూషణం చారి, సీనియర్ నాయకులు ఆర్కే రామ్ చందర్, ఈశ్వర్,రాజేష్,దత్తు, రాజు,రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు జైలు భయం పట్టుకుంది: కడియం



స్టేషన్‌ఘన్‌పూర్, నవంబర్ 17ప్రజావినికిడి: అవినీతి, అక్రమాల విషయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు జైలుకు వెళ్తామనే భయం పట్టుకుందని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. ఆదివారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఆయన మాట్లాడుతూ... జైలుకు వెళ్లడం తప్పదని భావించి 'అరెస్టు చేయండి, జైలుకు పంపండి' అని కేటీఆర్ ప్రజల నుంచి సానుభూతి పొందే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నిరంకుశపాలన కొనసాగించి రాష్ట్ర వనరులను కల్వకుంట్ల కుటుంబం దోచుకుందని ఆరోపించారు. కల్వకుంట్ల కుటుంబ చేసిన అవినీతి అక్రమాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని పేర్కొన్నారు. రైతులను ఏనాడు పట్టించుకోని బీజేపీ రైతు రుణమాఫీపైన విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్..



ప్రజావినికిడి, (శంషాబాద్):నవంబర్ 17, శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ ఏ.నర్సింహా గౌడ్ కుమారుడు సాయి కిరణ్ గౌడ్ అఖిల గార్ల వివాహ ఆదివారం నాడు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుక కు ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు ఆర్.గణేష్ గుప్తా,సీనియర్ నాయకులు కే చంద్రారెడ్డి,మాజీ నార్సింగ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,మాజీ జడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్,శంషాబాద్ మున్సిపల్ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు చంద్ర శేకర్ గౌడ్,దండు ఇస్తారి, చిన్నగోల్కొండ సొసైటీ చైర్మన్ బొమ్మ దవణాకర్ గౌడ్,నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్ తదితరులు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ది

# వైద్య శాఖలో నియామకాల జోరు

## 11 నెలల్లో 7 వేలకు పైగా పోస్టుల భర్తీ సివిల్ అసిస్టెంట్ సర్జన్ల జాబితా విడుదల

## రేపు అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన త్వరలో 640 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు నోటిఫికేషన్

హైదరాబాద్ నవంబర్ 17(ప్రజావినికిడ్స్): వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగ నియామకాలకు సంబంధించి మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు దూకుడుగా పని చేస్తోంది. ఒక దాని తర్వాత మరొకటి.. వరుసగా నోటిఫికేషన్లు జారీ చేస్తూ రాత పరీక్షలు నిర్వహిస్తూ నియామకాలు పూర్తి చేస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత గత 11 నెలల్లో ఏడు వేల పైచిలుకు పోస్టులను భర్తీ చేసింది. సెప్టెంబరులో మూడు వేర్వేరు నోటిఫికేషన్లు జారీ చేసి నియామక ప్రక్రియ నిర్వహిస్తున్న మెడికల్ బోర్డు త్వరలో మరిన్ని నోటిఫికేషన్ల జారీకి సిద్ధంగా ఉందని అంటే దూకుడును అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికే 435 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్ (సీఏఎస)ల నియామక ప్రక్రియ తుది దశకు చేరింది. ప్రొవిజనల్ మెరిట్ జాబితా ఆదివారం విడుదలైంది. జాబితాలో చోటు దక్కించుకున్న వారి ధ్రువపత్రాల పరిశీలన వెంగళరావునగర్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కార్యాలయంలో మంగళవారం(19న) జరగనుంది. ధ్రువ పత్రాల పరిశీలన అనంతరం ఎంపికైన వైద్యులకు ముఖ్యమంత్రి చేతులమీదుగా నియామక పత్రాలు అందించేందుకు బోర్డు కసరత్తు చేస్తోంది.

### 640 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు త్వరలో నోటిఫికేషన్

సీఏఎస్ వైద్యుల నియామక ప్రక్రియ పూర్తి కాగానే వైద్య విద్య సంచాలకుల పరి?ధిలోని 640కి పైగా అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మెడికల్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఈ పోస్టుల భర్తీకి ఆర్థికశాఖ ఇప్పటికే ఆమోదం తెలిపింది. ఈ అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీతో కొత్తగా ఏర్పాటైన వైద్య కళాశాలల్లో అధ్యాపకుల కొరత కొంతమేరకు తగ్గనుంది. ఈ నోటిఫికేషన్ తర్వాత తెలంగాణ వైద్యవిధాన పరిషత్ పరిధిలో స్పెషలిస్టు వైద్యుల నియామకం ఉండనుంది. వైద్య విధాన పరిషత్ పరిధిలో ప్రస్తుతం 1600 పైచిలుకు స్పెషలిస్టు



వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయితే, ఈ ఖాళీ పోస్టుల్లో ఇప్పటికే 800 మంది స్పెషాలిటీ వైద్యులు ప్రస్తుతం కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వీళ్లలో కొందరిని రెగ్యులరైజ్ చెయ్యాల్సి ఉంది. రెగ్యులరైజేషన్ ముగిసిన తర్వాత మిగిలిన, ఖాళీగా ఉన్న పోస్టులకు కలిపి ఒకే నోటిఫికేషన్ ఇచ్చే అవకాశం ఉంది.

# జానంపేట శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ఆర్థిక చేయూత..

**స్థానిక బిజెపి నాయకులు కుడుముల బాలరాజ్ ముదిరాజ్ 16000 విరాళం..**

**ఆయన కుమారుడు ఓం ప్రకాష్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా విరాళం అందజేత..**

**పాల్గొన్న కుటుంబ సభ్యులు,స్థానిక నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు..**



ప్రజావినికిడి,(షాద్ నగర్):షాద్ నగర్ పట్టణంలోని జనంపేట గ్రామంలో గల శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయ పునర్ నిర్మాణానికి కుడుముల బాల్ రాజ్ ముదిరాజ్ కుమారుడు ఓంప్రకాష్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్బంగా దేవాలయపున నిర్మాణానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఆలయ నిర్మాణంలో భాగంగా తనవంతు సాయం అందించేందుకు కుడుముల బాలరాజ్ ముదిరాజ్ ముందుకొచ్చారు. రూ. 16 వేల నగదును ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్ మాట్లాడుతూ, శిథిలావస్థకు చేరిన ఆలయాలను పూర్వ వైభవం తీసుకురావడానికి పునర్నిర్మానం చేయడం చాలా ఖర్చుతో కూడుకున్న విషయం ఇలాంటి దేవాలయాలకు ఆర్థిక సహాయం చేయడం మన పూర్వజన్మ సుకృతం ఈ ఆలయ పునర్నిర్మాణంలో పాలుపంచుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను మరి కొంతమంది దాతలు ఆలయ నిర్మాణానికి ఆర్థిక చేయూత అందించాలని కోరారు.

# పేదల ఇళ్లు కూలగొడితే చూస్తూ ఊరుకోం..

## పేదల కోసం బీజేపీ పార్టీ అండగా ఉంటుంది.. - చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి..

## రాజేంద్రనగర్ నియోజక వర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి..





**ప్రజావినికిడి,(రాజేంద్ర నగర్):నవంబర్ 17:** రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని బండ్ల గుడా జాగీరు,హైదర్ష కోట్, ప్రాంతం లోని విఘ్నేశ్వర కాలనీ,గ్రీన్ హౌస్ లో కాలనీ చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి రాజేంద్ర నగర్ నియోజక వర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి, ప్రేమేందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి మూసీ బాధితుల కోసం ఒక రోజు నిద్ర బస్తీ వాసుల ఇళ్లలో బస చేసి అనంతరం ఉదయం 7:00 గంటల ప్రాంతంలో బస్తీ లో పర్యటించి, బాధితులతో కలిసి మాట్లాడడం జరిగింది. అనంతరం ప్రెస్ మీట్ లో పాల్గొనడం జరిగింది.సందర్భంగా తోకలా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,మూసీ ప్రవహక ప్రాంతాల్లో ఇప్పుడున్న ప్రభుత్వం గతం లో ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం జరిగింది. గతంలో ఇదే కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు వెంచర్లు వేశారు అని తెలియజేయడం జరిగింది. నూతనంగా ఈరోజు ఇదే ప్రభుత్వం అధికారులే పర్మిషన్ ఇవ్వడం జరిగింది. అనుమతులు ఇచ్చి ఇప్పుడు మళ్ళీ ఇది రివర్ బెడ్ లో ఉంది లేదా బఫర్ జోన్ లో అని చెప్పి పేదల ఇల్లు కూల్చి ప్రయత్నం చేస్తుందన్నారు. గతం లో కూడా మేమందరం అనేక సార్లు రావడం జరిగింది. గతంలో లో కూడా భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు గతం లో కూడా అదిలాబాద్ శాసన సభ్యులు పయల్ శంకర్,పార్టీ నాయకులు అందరూ వచ్చాం అని తెలియజేయడం జరిగింది.బాధితుల సమస్యలు తెలుసుకొని ఏ విధంగా మార్కింగ్ చేశారు. అన్యాయంగా పేదల ఇల్లు కూల్చుతునారు, ఈరోజు బీజేపీ పార్టీ అండగా ఉంటుంది అని చెప్పి మీ ఇల్లు పోకుండా బీజేపీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. తర్వాత హైదరాబాద్ లోని ఇంద్ర పార్క్ లో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేసి నగరంలో దాదాపు 55 కిలోమీటర్ల పొడవు ఉన్న ఏదైతే మూసి పరివాహక ఎక్కడ ప్రాంతాల ప్రజల ఇల్లు కూల్చే ప్రయత్నం చేయడంతో మీ వెంట మేము భారతీయ జనతా పార్టీ ఉందని భరోసాని ఇవ్వడం జరిగిందని గుర్తు చేయడం జరిగింది. అదేవిధంగా ఇప్పుడు నా క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో మాట్లాడుతాడు భారతీయ జనతా పార్టీ నాయకులు ఇప్పుడు పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు. లేదా వారు ఎద్దో ప్రయత్నం అడ్డుకునే దుష్ప్రచారం ప్రయత్నం చేస్తున్నారు అని రేవంత్ రెడ్డి మాట్లాడతారు. భారతీయ జనతా పార్టీ మూసీ సుందరీకరణ మూసీ అభివృద్ధి ఎక్కడ కూడా అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదు.బీజేపీ పార్టీ డిమాండ చేయడం ఏంటనే మొదటగా అందులో పారే మురుగు నీటి నీ శుద్ధి చేసి అక్కడ వచ్చే డ్రైనేజ్ వాటర్ సేవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు చేసి ఇప్పుడున్న మూసీ రిటైనింగ్ వాల్ నిర్మించి కాపాడి మీరు సుందరీకరణ చేస్తారా, శుద్ధి చేస్తారా ఎక్కడున్నా అమాయక ప్రజల ఇల్లు పూలుస్తామంటే భారతీయ జనతా పార్టీ ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోదని తెలియజేయడం జరిగింది.ఇందులో భాగంగానే మూసి పరిహక ప్రాంతంలో ఉన్న ప్రజలు ఎలా ఇబ్బంది పడుతున్నారో మీకు తెలియదు ఒకసారి మీరు అక్కడ బస చేసి చూడండి అని రేవంత్ రెడ్డి బిజెపి పార్టీ నాయకులకు సవాలు విసరడం జరిగింది. ఇందులో భాగంగానే రేవంత్ రెడ్డి విసిరిన సవాళ్లు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి స్వీకరించి నేను మాత్రమే కాదు మా పార్టీకి సంబంధించిన పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు నాయకులు కేంద్ర మంత్రివర్యులు అందరం కలిసి మూసి పరివాహక ప్రాంతాల్లో అక్కడే వాళ్ళ ఇళ్లల్లో బస చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మునపరోహణ ప్రాంతాలకు పేద ఇళ్లల్లో ప్రజల్లో అక్కడే మసచేస్తాం పడుకుంటాం ఎప్పుడు కూడా ఇలాంటి దారుణమైన పరిస్థితుల్లో లేరు అని తెలియజేయడానికి అందులో భాగంగానే నిన్న రాత్రి నుంచి భారతీయ జనతా పార్టీ అనేక ప్రాంతాలలో ఒకరోజు నిద్ర చేయడం జరిగిందన్నారు. పెద్దలు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారు నిన్న రాత్రి వచ్చి బస చేయడం జరిగింది అదే విధంగా పార్టీ ప్రధాన కార్యదర్శి అన్నగారు కూడా నిన్న అత్తాపూర్ లో గ్రామంలో వారు బస చేశారు.అదేవిధంగా మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి గారు హైదర్గూడా ప్రాంతంలో వారు బస చేశారు. అంటే మనమందరం కలిసి ఎవరైనా అడిగినా మా పరిస్థితి బాలేదు మీ అందరూ కలిసి మూషి శుద్ధి చేయండి అని ఇక్కడ ఉన్న వాళ్ళం ఎవరైనా అడిగామా.లేదా 55 కిలోమీటర్ల పొడవనున్న ఎవరైనా అడిగారా అడగకుండా ఇప్పుడు ఈరోజు ప్రజలు ఇబ్బంది పడుతూరని ఒక డ్రామా క్రియేట్ చేసి ప్రజల భూములను గుంజుకునే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు.దీన్ని ఎట్టి పరిస్థితుల్లో కూడా కానిచ్చేది లేదు మీరు సందరికరణ చేసుకోండి లేకుంటే శుద్ధి చేసుకోండి కానీ సిద్ధంగా ఉన్నాం మేము సహకరించడానికి సిద్ధంగా ఉన్నాం కానీ ఒక్క పేదల ఇల్లు కూడా కూల్చుతే మాత్రం భారతీయ జనతా పార్టీ ఎట్టి పరిస్థితుల్లో ఒప్పు కొద్దు సహకరించదు అని చెప్పి మేమందరం కలిసి కార్యక్రమాన్ని ఎంచుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో బస్తి వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తొలిరోజు ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 3 పరీక్షలు..




ప్రజావినికిడి,(మీర్ పేట్)
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్-3 సర్వీసు పోస్టుల భర్తీకి రాతపరీక్షలు ఆదివారం (నవంబర్ 17) నుంచి ప్రారంభమయ్యాయి. మొత్తం1,365 గ్రూప్ 3 పోస్టుల భర్తీకి ఈ నియామక ప్రక్రియ కొనసాగుతుంది.ఈ గ్రూప్ 3 పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 5.36 లక్షల మంది అభ్యర్థులు హాజరవుతున్నారు. ఆదివారం,సోమవారం (నవంబరు 17,18 తేదీల్లో) ఈ పరీక్షలు జరగనున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 1401 పరీక్ష కేంద్రాల్లో ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆదివారం రోజు ఉదయం సెషన్‌లో 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1 పరీక్ష ,మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ విధించారు. పకడ్బందీగా సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతున్నాయి. మీర్ పేట్ లోని టి ఆర్ ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ లో పరీక్ష కేంద్రాన్ని వనస్థలిపురం ఏసీపి కాశిరెడ్డి పర్యవేక్షించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పరీక్షలు ప్రశాంతంగా ముగిసేలా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.ఏసిపి కాశిరెడ్డి వెంట మీర్పేట్ సీఐ కీసర నాగరాజు, ఎస్సై సుధాకర్ ఇతర సిబ్బంది ఉన్నారు.

# కుల గణనను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి.

### షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఇబ్రహీం..

### ఫరూక్ నగర్ లో కులగనన సర్వే



ప్రజావినికిడి,(షాద్ నగర్):
రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర సామాజిక,ఆర్థిక, విద్య,ఉద్యోగ, రాజకీయ కులాల సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఇబ్రహీం అన్నారు. అదివారం ఫరూక్ నగర్ లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేలో భాగంగా స్థానిక నేత మహమ్మద్ ఇబ్రహీం గృహంలో కులగనన సర్వే జరిగింది.సిబ్బందికి మహమ్మద్ ఇబ్రహీం సహకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సర్వేలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భాగ్యస్వా ములు కావాలన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్రలోనే కులగణనపై స్పష్టమైన ప్రకటన చేశారన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తు న్నారని పేర్కొన్నారు..

# నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన ఉంద్యాల బాల్ రెడ్డి..

### ఉంద్యాల బాల్ రెడ్డిని సన్మానించిన అధ్యక్షుడు నరేందర్ రెడ్డి..



ప్రజావినికిడి, (రాజేందర్ నగర్):నవంబర్ 17, రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా నూతనంగా ఎన్నికైన ఉంద్యాల బాల్ రెడ్డిని మణికొండ రెడ్డి సంఘం తరఫున ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నరేందర్ రెడ్డి,శ్రీపతిరెడ్డి రామ సుబ్బారెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, శరత్ రెడ్డి, రమణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి,వెంకట రమణారెడ్డి,కిషన్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి, లవన్ కుమార్ రెడ్డి, సైదిరెడ్డి కిషన్ రెడ్డి, రామ్ రెడ్డి,సుబ్బా రెడ్డి, రాజా రెడ్డి, రవీందర్ రెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, నారాయణ రెడ్డి, రాంవర్ధన్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# టైకాన్ కేరళ 2024కు కెటిఆర్‌కు ఆహ్వానం



హైదరాబాద్ నవంబర్ 17ప్రజావినికిడి:
బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావును ప్రతిష్టాత్మక టైకాన్ కేరళ 2024కి గౌరవ అతిథిగా ఆహ్వానించారు. ది ఇండస్ ఎంట్రప్రెన్యూర్స్(టిఐఇ) నిర్వహణలో ఆధ్వర్యంలో జరిగే ఈ సదస్సు డిసెంబర్ 4, 5 తేదీలలో తేదీల్లో కోచిన్‌లోని గ్రాండ్ హయత్ హోటల్‌లో జరుగనున్నది. కేరళ రాష్ట్రంలోనే అతిపెద్ద ఈవెంట్‌గా పేరు ఉన్న 13వ టైకాన్‌కు వివిధ రంగాల సిఇఒలు, స్టార్టప్ వ్యవస్థాపకులు, పరిశ్రమ నిపుణుల వంటి వెయ్యికి మందికి పైగా పాల్గొననున్నారు. ఈ ఏడాది థీమ్, 'మిషన్ 2030 ట్రాన్స్‌ఫార్మింగ్ కేరళ'.. కేరళ ఆర్థిక వ్యవస్థను ఆధునీకరించేందుకు అవసరమైన ప్రణాళికలను వ్యూహాలను ఈ సదస్సు చర్చించనున్నది.డిసెంబర్ 5వ తేదీన సాయంత్రం 4 గంటలకు జరిగే టైకాన్ అవార్డ్, ముగింపు వేడుకలకు కెటిఆర్‌ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. తెలంగాణ అభివృద్ధిలో కెటిఆర్ చూపిన గొప్ప నాయకత్వం, ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లను తెలంగాణలో పెంపొందించడంలో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, అనుసరించిన వ్యూహాలు, ఆలోచనలు ఈ కార్యక్రమంలో పాల్గొనే వారికి గొప్ప స్ఫూర్తిని కలిగిస్తాయని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. కెటిఆర్ పాల్గొనడం ద్వారా ఈ సమావేశానికి మరింత ప్రాధాన్యత ఏర్పడుతుందని, యువ ఆంట్రప్రెన్యూర్స్‌కు ప్రేరణ కలిగిస్తుందని టిఐఇ కేరళ అధ్యక్షులు జాకబ్ జోయ్, టైఇకాన్ కేరళ 2024 చైర్మన్ వివేక్ కృష్ణ గోవింద్ తెలిపారు.

## తెలంగాణ పోలీసులకు కొత్త బ్యాడ్జీలు.. టీఎస్‌పీ స్థానంలో టీజీపీ..




ప్రజావినికిడి,(ఎల్బీనగర్)
తెలంగాణ పోలీసు యూనిఫార్మ్ లోని కీలక మైన బ్యాడ్జీల్లో మార్పుకు ఆదేశాలు జారీ అయ్యాయి..ఇప్పటి వరకు పోలీసు యూనిఫార్మ్ లోని బ్యాడ్జీలో తెలంగాణ స్టేట్ పోలీసు(టీఎసపీ) అనే అక్షరాలు ఉండేవి. ఇక నుంచి తెలంగాణ పోలీసు(టీజీపీ) మార్చాలని హెూంశాఖ కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు.ఇదే విధంగా తెలంగాణ పోలీసులకు సంబంధించిన ఇతర ప్రత్యేక విభాగాలైన టీఎసఎసపీ స్థానంలో టీజీఎసపీ,అలాగే టీఎసపీఎస్ స్థానంలో టీజీపీఎస్ అనే అక్షరాలతో బ్యాడ్జీలు వాడాలని రవిగుప్తా తన అదేశాల్లో సృష్టం చేశారు.

## సికింద్రాబాద్‌లో 1500 కిలోల కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ సీజ్

హైదరాబాద్ నవంబర్ 17ప్రజావినికిడి:
సికింద్రాబాద్ పరిధిలోని బోయిన్‌పల్లిలో భారీ స్థాయిలో కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కమిషనర్ టాస్క్‌ఫోర్స్, బోయినపల్లి పోలీసులు సంయుక్తంగా తయారీ యూనిట్‌పై ఆదివారం దాడి చేశారు. కల్తీ అల్లం వెల్లుల్లు తయారు చేస్తున్న 8మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఏకంగా 1500 కేజీల కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్‌ని టాస్క్ ఫోర్స్ అధికారులు సీజ్ చేశారు. మరో 4లక్షల 50 వేలు విలువ చేసే మెటీరియల్ స్వాధీనం చేసుకున్నారు. వీరు తయారీలో కెమికల్స్, కుళ్లిపోయిన అల్లం, వెల్లుల్లి వాడుతున్నట్లు తెలిసింది. ఈ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ఎప్పటి నుంచో తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను సిటీలోని చాలా రెస్టారెంట్ల, హెూటల్లు, స్ట్రీట్ ఫుడ్ సెంటర్లకు పంపిణీ చేసినట్లు తెలిసింది. నగరంలోని ప్రముఖ హెూటళ్లు, రెస్టారెంట్లే వీరు సరఫరా చేసినట్లు తెలుస్తోంది. బోయిన్‌పల్లి, రాజరాజేశ్వరి నగర్‌లో ఖార్కానాలో 'సోనీ అల్లం వెల్లుల్లి పేస్ట్' పేరిట దందా కొనసాగుతోంది.సోనీ అల్లం వెల్లుల్లి పేస్ట్ యజమాని మహ్మద్ షకీల్ అహ్మద్ పరారీలో ఉన్నట్లు , అతడిని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా గత నెల 8న టాస్క్ ఫోర్స్ బృందం హైదరాబాద్‌లోని ఫతేనగర్‌లోని కోణార్క్ టీ ప్రాంగణంలో దాడులు నిర్వహించిన సంగతి విదితమే. అక్కడ భారీ ఎత్తున కల్తీ టీ పౌడర్ ను స్వాధీనం చేసుకున్నారు. కోణార్క్ టీ వారు చాపత్తను హైదరాబాద్‌లోని వివిధ టీ స్టాల్స్‌కు ప్యాక్ చేసి పంపిణీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. వీరు టీ పౌడర్ లో హానికరమైన పదార్థాలను కలుపుతున్నట్లు గుర్తించారు. 300 కిలోల వదులుగా ఉండే టీ పొడి, 200 కిలోల కొబ్బరి చిప్పల పొడి, నాన్-ఫుడ్-గ్రేడ్ ఎరుపు, నారింజ రంగులు ఒక్కొక్కటి 5 కిలోలు, చాక్లెట్, ఏలకులు, పాలు వంటి కృత్రిమ రుచులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

